بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 24.11.2017 (TELUGU)**

# ప్రపంచములోని వివిధ దేశములకు సంబంధించిన అహ్మదీయుల సత్య స్వప్నముల ద్వారా అహ్మదియ్యత్‌ను స్వీకరించు విశ్వాస భరిత సంఘటనలను ప్రస్తావించిన హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ సందేశాత్మక ఖుత్బా జుమా

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 24.11.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పద్యములో ఇట్లనిరి.

గత ఖుత్బాలో నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలా మాధ్యమముతో ఇట్లు చెప్పి యుంటిని. మానవుడు అసూయను వీడి, అన్ని రకాల మొండితనమును వదిలి పవిత్రుడై అల్లాహ్ తఆలాతో ప్రార్థన చేయవలెను. వ్యాకులతతో నమాజులలో ప్రార్థన చేసినచో 40 రోజులలోపు అల్లాహ్ తఆలా అతనికి సత్యము తెలుపును. కాని నిష్కపటుడై, అన్ని రకాల అసూయను వీడుట అనివార్యము. హృదయములలో కపటము, కోపముంచుకొని లేదా సత్యాలోచన కలిగించుకోకుండా యున్నవారు అల్లాహ్ తఆలా మాకు సత్యస్వప్నములలో ఏమియును సూచించలేదు లేదా వారికి విరుద్ధముగా తెలిపినారని అందురు. పవిత్ర హృదయులై ఇలా చేసినవారికి అల్లాహ్ తఆలా తరపున మార్గదర్శనము లభించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో, వారి జీవితములో కూడ చాలా మందికి అల్లాహ్ తఆలా స్వప్నముల ద్వారా మార్గదర్శనము చేసెను. ఒక సమావేశములో ఇట్లు ప్రస్తావన వచ్చెను. లాహోర్ నుండి ఒకరి లేఖ వచ్చెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యులని అతనికి స్వప్నములో చూపబడెను. దాతా గంజ్ బఖ్ష్ సమీపములో నివసించే మరో మహాత్మున్ని అతను అభిమానించేవాడు. ఆ వ్యక్తి ఆ మహాత్మునితో ప్రస్తావించగా మిర్జా గారు ఇంత కాలము నుండి అభివృద్ధి చెందుట వారి సత్యమునకు నిదర్శనమని అతడనెను. మరో మహాత్ముడు నిశ్చింతగా అక్కడ కూర్చొని యుండెను. బాబా! మమ్ములను కూడ అడగనివ్వమని అతడనెను. మిర్జా మౌలా అనగా మహాత్ముడని అల్లాహ్ చెప్పెనని రెండవ రోజు అతడనెను. మొదటి మహాత్ముడు మౌలా కాదు మౌలానా అని అనవచ్చునని అనెను. ఎందుకనగా అతడు నీకు, నాకు అందరికి మౌలా అగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇదంతా విని ఇట్లనిరి. ఈ రోజులలో స్వప్నములు చాలా అధికంగా అందుచున్నవి. స్వప్నముల ద్వారా ప్రజలకు సమాచారమివ్వాలని అల్లాహ్ తఆలా కోరుచున్నట్లు తెలుస్తున్నది. దేవదూతలు అన్ని చోట్ల తిరుగుచున్నారు. విశ్వసించగలరని వారు పిలుపునిచ్చుచున్నారు. హుజూర్‌ను నిరాకరించుచు ఒక పుస్తకము వ్రాసిన మరో వ్యక్తి పరిస్థితిని వారు తెలిపిరి. నీవు నిరాకరణ వ్రాయుచున్నావు, వాస్తవానికి మిర్జా గారు సత్యులని అతనికి స్వప్నములో చూపబడెను. సత్యస్వభావము గల వారిని అల్లాహ్ తఆలా తప్పుడు పనుల నుండి రక్షించుటకు కూడ మార్గదర్శనము చేయును. ఈ పరంపర హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలములో మొదలైనది. నేడు కూడ కొనసాగుచున్నది. సత్యస్వభావికులకు అల్లాహ్ తఆలా కూడ మార్గదర్శనము చేయును.

మాలీ పశ్చిమ అఫ్రీకా ముబల్లిఘ్ ఇట్లు వ్రాసెను. ముస్తఫా దయాలూ గారొక రోజు స్వప్నము ఇట్లు చూచిరి. వారు స్వర్గములో ఒక అందమైన గృహములో యున్నారు. గృహములో ఒక వైపు నీరు ప్రవహించుచున్నది. అందులో తెల్ల రంగులో తలపాగ ధరించిన ఒక మహాత్ముని చిత్రము గలదు. స్వప్నము చూచిన కొంత కాలము తరువాత వారు తమరి మిత్రుని వద్దకు వెళ్లిరి. అతని గృహములో ఆ మహాత్ముని చిత్రమును చూచిరి. ఆ చిత్రములో గల మహాత్ముని గురించి వారు మిత్రున్ని అడిగిరి. వీరు ఇమామ్ మహ్దీ అని వారు చెప్పిరి. అప్పుడు వారు తమ స్వప్నము వినిపించిరి. అహ్మదియ్యత్ గురించి మరింత సమాచారము స్వీకరించిరి. అప్పుడు నేడు మా మాస సమావేశము నిర్వహించబడుచున్నది. అక్కడ మీరు మా ముబల్లిఘ్ గారితో అన్ని రకాల ప్రశ్నలు అడగవచ్చునని అహ్మదీ మిత్రుడు అనెను. వారు ఆ సమావేశములో పాల్గొన్న తరువాత అహ్మదియ్యత్‌లో ప్రవేశించుటకు నిర్ణయించుకొనిరి.

యెమెన్ నివాసురాలైన జమీలా గారు ఇట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ గురించి పరిచయం కాక ముందు

చాలా కాలము క్రితం నేను సవూది అరబ్‌లో యుంటిని. అక్కడ నేను సూఫి ఇజమ్ పట్ల ఆకర్షితురాలినైతిని. హ్రజత్ అబ్దుల్ ఖాదిర్ జీలాని రచనలు నాకు చాలా నచ్చినవి. వారు ప్రస్తావించిన పద్ధతిని ఆచరించినందుకు నాకు చాలా సంతృప్తి, ఆధ్యాత్మిక భావన కలుగును. ఒంటరిగా యున్న ఆ రోజులలో ఒక రాత్రి నేను స్వప్నములో ఇట్లు చూచితిని. చంద్రుని వలె నున్న ఒక నక్షత్రము భూమిపై అవతరించినది. అది భూమిపై నడుచుచున్నది. ఇంటి పై కప్పు ద్వారా అది మా గృహములో కూడ ప్రవేశించినది. నేను భయాందోళనలోనే యుండగా నేను నిద్ర లేచితిని. కొన్ని రోజుల తరువాత మరో స్వప్నములో ఐదు నక్షత్రాలను చూచితిని. అవి వరుసగా భూమిపై నడుచుచున్నవి. కాని గతములో చూచిన నక్షత్రము కంటే ఇవి చిన్నగా యున్నవి. అనంతరం ఎమ్.టి.ఏ. ద్వారా జమాఅత్ గురించి తెలుసుకున్న తరువాత దీని గురించి తెలుసుకొనుటకు మరింత వ్యాకులత పెరిగెను. ఎమ్.టి.ఏ. వీక్షించుచుండగా నా హృదయములో ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం పట్ల ప్రేమ పెరగడం మొదలైనది. వారే ఇమాముజ్జమాన్ అని నాకు పూర్తి నమ్మకం కలిగెను. ఇంతలోనే నేను అల్‌హివారుల్ ముబాషిర్‌లో హ్రజత్ ఇమామ్ మహ్దీ సత్యము గురించి తెలుసుకొను వారు ఇస్తిఖారహ్ చేసినచో అల్లాహ్ తఆలా మార్గదర్శనము చేయవలెనని ప్రార్థన చేయవలెనని నేను వింటిని. చెప్పిన పద్ధతి ప్రకారము నేను రుండు రకాతులు నమాజు చదివితిని. అదే రాత్రి నేను స్వప్నములో ఇట్లు చూచితిని. పవిత్ర మక్కాలో పెద్ద గుంపులో నేనున్నాను. ప్రజలు తమ కాళ్లపై నిలబడి నెక్కి నెక్కి తమ తలలు పైకి లేపుకుంటూ ఒక వ్యక్తిని దర్శించుటకు ప్రయత్నించుచున్నారు. ఇంతలోనే గట్టిగా ఒకరిట్లు ప్రకటించిరి. ఓ ప్రజలారా! మీ ఇమామ్ వచ్చారు. ఓ ప్రజలారా! ఇమామ్ మహ్దీ వచ్చారు. నేను కూడ అటు చూడడం మొదలు పెట్టితిని. హ్రజత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ఒక ఎత్తైన ప్రదేశము నుండి అందరికి కనిపించారు. వారి ముఖము పున్నమి చంద్రుని వలె ప్రకాశించుచున్నది. కనులలో బాధాతప్త భావన యుండెను. నేను చాలా శ్రద్ధతో వారి ముఖమును చూచాను. నేను ఎమ్.టి.ఏ. లో చూచిన వ్యక్తి వలెనే వారి ముఖము యుండెను. ఈ దృశ్యమును చూడగానే కన్నీరు పెట్టుకుంటిని. అనంతరం నేను గట్టిగా రోధించసాగితిని. నేనీ స్వప్నము వీక్షించినప్పుడు నా భర్త మేలికతో యుండిరి. అతడు నన్ను నిద్ర లేపి నీవు చాలా బాధతో ఏడ్చుచుంటివని అనెను. నేను నిద్ర లేవగా నా కనులు కన్నీటితో నిండి యుండెను. ఈ స్వప్నము తరువాత ఇదే సత్యమని, వీరే ఇమాముజ్జమాన్ అని నాకు నమ్మకము కలిగెను. అందుకే నేను ఈ ఇమామ్ బైఅత్ చేయాలని నిర్ణయించుకొంటిని. వీరు యెమెన్ నివాసురాలు. యెమెన్ పరిస్థితులు నేడు ఆందోళనకరంగా యున్నవని అందరికి తెలుసు. వారి పొరుగు దేశమైన సౌది అరబ్ సముద్ర, వాయువు మార్గములను మూసివేసెను. ఎటువంటి సహాయము అందకుండా అవరోధములు సృష్టించబడు చున్నవి. అమాయక పిల్లలు, స్త్రీలు, వృద్ధులు ఆహారము లేనందున, చికిత్స సౌలభ్యములు లేనందున మృతి చెందుచున్నారు. ముస్లిములను ముస్లిములే నరుకుచున్నారు. వచ్చిన ఇమామ్‌ను నమ్మక పోవడమే ఇందుకు మూల కారణము. వారి కొరకు కూడ దుఆ చేయగలరు. అల్లాహ్ తఆలా వారి పరిస్థితులను కూడ మార్చివేయుగాక! స్వాతంత్ర్యము, సుఖః శాంతులతో యుందురు గాక! అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక!

హుజూరె ఈన్వర్ ఇట్లనిరి. కొందరు సత్యస్వభావికులు అహ్మదియ్యత్ సత్యమని భావించినను కొన్ని కారణములచే బైఅత్ చేయరు. బైఅత్ చేసి జమాఅత్‌లో చేరే విధముగా అల్లాహ్ తఆలా ఎలా వారికి శ్రద్ధ కలిగించునో అను విషయము గురించి మాలీ నుండే కాయి రీజన్ ముఅల్లిమ్ గారిట్లు వ్రాసిరి. అబ్దుల్ హై జాబీ గారి సమీప మిత్రుడుకొరు పవిత్ర రమజాన్ చివరి రోజులలో అకస్మాత్తుగా మృతి చెందిరి. వారొక రోజు స్వప్నములో ఇట్లు చూచిరి. మృతి చెందిన ఆ మిత్రునితో కలిసి వారు ఒక బస్సులో ప్రయాణించుచుండిరి. వారితో ఇట్లనిరి. మీరు ప్రవేశించుచున్న జమాఅత్ నిజమైనది. నేను కూడ ఈ జమాఅత్‌లోనే ప్రవేశించుచున్నాను. అబ్దుల్ హై జాబీ గారు క్రమం తప్పకుండా మన రేడియో వినేవారు. మనసులో అహ్మదీ అయినా ఇంకా బైఅత్ చేయలేదు. కాని ఈ స్వప్నము తరువాత వారు ఫోన్ చేసి నేను కాయి నగరము నుండి చాలా దూరములో యుంటాను. మీ రేడియో వింటాను. నేనిట్లు స్వప్నము చూచితిని. నా బైఅత్ ఆమోదించగలరు. నేటి నుండి నేను అహ్మదీని.

ఈజిప్టు నుండి ఒక మిత్రులు మహ్మూద్ ఘరీబ్ గారిట్లు వ్రాసిరి. 9 సం॥ల నుండి నేను స్వప్నములో ఒక గౌరవం గల స్వప్నమును వింటున్నాను. దాని ధ్వని నా కనులలో మ్రోగుచున్నది. నేను దానిని అర్థము చేసుకోలేక పోయేవాడిని. కాని విని భయపడేవాడిని. 2010 సం॥లో నాకు ఎమ్.టి.ఏ. అల్ అరబియ్యహ్ పరిచయమైనది. అందులో షరీఫ్ ఔదహ్, అసద్ మూసా ఔదహ్ గార్ల స్వరములో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పలు పంక్తులను విని నేను 9 సం॥ల నుండి నా స్వప్నములలో వింటున్న స్వరము ఇదేనని నాకు అర్థమైనది. అనంతరం ఎమ్.టి.ఏ.ను మరింత ఉత్సాహముతో చూడసాగితిని. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచన, వారి పద్యములు నన్ను హృదయపూర్వకముగా ప్రభావితం చేసెను. నేను హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం

పవిత్ర చిత్రమును ఊహించినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రము నా ముందుకు వచ్చేది. ఒక రోజు నేను ఎమ్.టి.ఏ. వీక్షించుచుండగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రము వచ్చుచుండెను. నేను దానినుద్దేశించి నీవు నీ ప్రకటనలో సత్యుడివి అయినచో నీవు స్వయముగా నాకు తెలుపమని అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నానని అంటిని. అనంతరం నేను పనికి వెళ్లిపోతిని. సాయంత్రం తిరిగి వచ్చినప్పుడు వెంటనే ఎమ్.టి.ఏ.ను పెట్టితిని. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పంక్తి ప్రసారమగుచుండెను. يَاقَوْمِ اِنِّی مِنَ اللّٰہِ اِنِّی مِنَ اللّٰہِ وَ اُشْہِدُ رَبِّی اَنِّی مِنَ اللّٰہِ అనగా ఓ నా జాతి నేను దేవుని తరపున వచ్చానని నా దేవున్ని సాక్షిగా నిలబెట్టి తెలుపుచున్నాను. దీనిని వినగానే నేను నా మోకాళ్లపై పడిపోతిని. అనుకోకుండానే టి.వి.పై నుండే హుజూర్ అలైహిస్సలాం చిత్రమును కౌగిలించుకొని అలైకుముస్సలాం అలైకుముస్సలాం అని అనడం మొదలు పెట్టితిని. ఇలా ఒక్క క్షణంలోనే నాకు సర్వం అహ్మదియ్యత్ అయ్యెను. ఆ తరువాత నేను బైఅత్ చేసితిని.

ఉర్దన్‌లోని ఒక మిత్రులు జమీల్ జరాన్ ఇట్లనిరి. నేను రాత్రి స్వప్నములో ఇట్లు చూచితిని. సక్కగా గట్టిగా యున్న ఒక దారిలో నేను ఒంటరిగా నిలబడి యుంటిని. ఇంతలోనే ఒక అధునాతన మెర్సెడీస్ కార్ వచ్చెను. అందులో డ్రైవర్ ప్రక్కకున్న స్థానంలో ఒకరు కూర్చొని యున్నారు. కారు నడపాలని నన్ను ఆదేశించిరి. నేను హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ప్రక్కన కూర్చున్నానని నాకు మనసులో ఆలోచన కలిగెను. నేను భయపడసాగితిని. కారు నడుస్తుండగా మార్గములో అకస్మాత్తుగా చాలా మంది నల్ల రంగు వ్యక్తులు కనిపించిరి. దారిలో రెండు వైపులా ఒక వరుసలో నిలబడిరి. వారి వద్ద సాధారణమైన ఆయుధములు కూడ యుండిరి. వారు మమ్ములను కాల్చ సాగిరి. కాని మాకు ఒక్క గోలి కూడ తాకలేదు. పూర్తి సురక్షితముగా గమ్యానికి చేరుకొంటిమి. స్వప్నములోనే నేను బండిని ఆపితిని. బండి దిగి డిగ్గీని తెరువమని హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం నాతో అనిరి. నేను క్రిందికి దిగి తెరువగా అక్కడ కట్టెతో చేసిన అందమైన పెట్టె ఒకటి యుండెను. అందులో ఐదు సం॥ల ఒక బాలుడు యున్నాడు. ఆ బాలుడు నన్ను చూడసాగెను. నేను స్వప్నము నుండి నిద్ర లేవగానే చాలా సంతోషముతో యుంటిని. ఇది నిశ్చయముగా అల్లాహ్ తఆలా తరపున ఏదో ఒక సందేశమని భావించితిని. క్రొత్త బండి అనగా జీవితములోని క్రొత్త ప్రయాణమని నేను అర్థము చేసుకొంటిని. నల్ల ముఖములు గల వ్యక్తులు ఈ క్రొత్త ప్రయాణములో శత్రుత్వము చేయువారు. వారెటువంటి ప్రభావము చూపలేరు. అందమైన పెట్టెలో రహస్యములు దాచి పెట్టుతారు, ఐదు సం॥ల బాలుడనగా ఐదు సం॥లలో కొన్ని శుభవార్తలు అందునని అనుకున్నాను. అహ్మదియ్యా జమాఅత్‌తో పరిచయం అయిన తరువాత నా జీవితములో క్రొత్త ప్రయాణము మొదలయ్యెను. ఐదవ ఉత్తరాధికాదిత్వ పవిత్ర కాలములో జమాఅత్‌లో ప్రవేశించే అనుగ్రహము లభించినది. నేను నా గ్రామములో ఒక్కన్నే అహ్మదీగా యుంటిని. ఇమామ్ మహ్దీ అవతరణ గురించి నేను ప్రకటించగానే స్వంత వారు పరాయ వారు అందరు శత్రువులైపోయిరి. నేను అవిశ్వాసుడనని మస్జిదులలో ప్రకటనలు వెలువడెను. ఈ ప్రయాణమును పూర్తి చేయుటకు నాకు ఒక సహచరున్ని ప్రసాదించాలని నేను దుఆ చేసితిని. నాకు తెలియని సత్యులు, మంచి వ్యక్తులను అల్లాహ్ తఆలా నాకు అనుగ్రహించెను. ఇప్పుడు వారే నా నిజమైన బంధు మిత్రులైరి.

ప్రస్తుతం కెనడాలో నివాసముంటున్న ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారు సీరియా నుండి ఇట్లు వ్రాసిరి. ఒక సేల్స్ మ్యాన్‌గా నేను ఉద్యోగము చేయుచుంటిని. నా కొనుగోలుదారులలో ఒక వ్యక్తితో నాకు పరిచయం అయ్యెను. ఇతడు నవయువకుడైన అహ్మదీ. ఇతనితో నాకు పరిచయం పెరిగెను. అతడు నాకు అహ్మదియ్యా జమాఅత్ గురించి తెలిపెను. ఇస్లామీ ఉసూల్ కీ ఫిలాసఫీ పుస్తక అరబీ అనువాదము అతడు నాకిచ్చెను. ఆ పుస్తకము చదివి నేను చాలా ప్రభావితమైతిని. అందులో తెలిపిన వివేకవంతమైన మాటలు నాకు చాలా నచ్చినవి. అనంతరం ఒక సంవత్సరము వరకు నేను జమాఅత్ పుస్తకములను చదివితిని. ఎమ్.టి.ఏ.అల్ అరబియ్యాను వీక్షించసాగితిని. పఠనము, ఎమ్.టి.ఏ. వీక్షించిన ఒక సంవత్సరం తరువాత అహ్మదియ్యా జమాఅత్ విశ్వాసములను పోల్చి చూచితిని. కనుక అహ్మదియ్యా జమాఅత్‌లో చేరాలని నా హృదయములో కోరిక కలిగెను. నేను ఇస్తిఖారహ్ చేయడం మొదలు పెట్టితిని. కొన్ని రోజుల తరువాత వచ్చిన రాత్రి నా పట్ల లైలతుల్ ఖద్ర్ గా నిరూపితమైనది. నేనొక గొప్ప సత్య స్వప్నము చూచితిని. ఒక విధేయుడు, సత్య పురుషుడైన నా బంధవున్ని నేను స్వప్నములో చూచితిని. ఒక కాగితము నా చేతిలో పెట్టుచు ఇది ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరపున అని చెప్పెను. నేనెంతో త్వరగా ఉత్సాహముతో దానిని తెరిచితిని. అందులో 'అస్సలాము అలైకుమ్ వరహ్మాతుల్లాహి వబరకాతుహు' నేను నిద్ర లేచి చాలా సంతోషపడితిని. నా నాలుకపై ఈ సూక్తి జారీ అయ్యెను. اُدْخُلُوْھَا بِسَلٰمٍ اٰمِنِیْنَ అనగా సుఖః సంతోషాలతో నిర్భయముగా ప్రవేశించుము. జమాఅత్‌లో ప్రవేశించుటకు ఒక స్పష్టమైన సందేశముండెను. ఇది నా ఇస్తిఖారహ్‌కు సమాధానమని నాకు నమ్మకము కలిగెను. కనుక నేను బైఅత్ చేసితిని.

సీరియాకు చెందిన మరో మహిళ ఇట్లు వ్రాసిరి. అహ్మదియ్యత్ గురించి తెలుసుకునే ముందు నా సోదరి జమాఅత్ సత్యమని తెలుసుకొని అందులో చేరెను. కాని ఈ జమాఅత్ శాసనము పేరున ఒక క్రొత్త శాసనమును సృష్టించుకొనెనని నాకు తెలిసినది. కనుక తరువాత నేను చాలా రోధించుచు దుఆ చేసితిని. నీ సరియైన ధర్మము ఎక్కడున్నది, నేడు నీ సరియైన సహాయములు ఏ జమాఅత్‌కు అందుతున్నవని విన్నవించుకొంటిని. ఈ స్థితిలో నేనిట్లు చూచితిని. ఒక వ్యక్తి వచ్చి నా ప్రక్కన నిలిచెను. అతడు నాకు సహాయపడుటకు వచ్చినాడని నేను భావించితిని. ఇతడెవరని నేను మనసులో ఆలోచించితిని. కాని నాకు సమాధానం లభించలేదు. మరుసటి రోజు నేనింకా ఎక్కువ రోధించితిని. తుదకు నాకు ఎక్కిళ్లు పడ్డవి. నేను రెండవసారి అతన్ని నా వెంట చూచితిని. మూడవ సారి కూడ అలాగే అయ్యెను. ఈ సానుభూతిపరుడు ఎవరు పదే పదే నాకెందుకు కనిపించుచున్నారో నాకు తెలుపమని నేను గట్టిగా దుఆ చేచితిని. కొంత కాలము తరువాత ఈ ప్రశ్నకు సమాధానం లభించెను. నా అదృష్టము మార్చి వేసిన ఒక విచిత్ర స్వప్నము నేను చూచితిని. నేనొక మైదానములో యున్నాను. కొందరు వ్యక్తులు కారులో వచ్చినట్లు నేను చూచితిని. దాని కప్పు పైన సెటిలైట్ డిష్ యున్నది. వారి కారు ఆ మైదానములో వచ్చి ఆగిపోతుంది. అందులోని కొందరు దిగి భూమిపై సామాగ్రి పెట్ట సాగిరి. వారిలో ఒక వ్యక్తి అరబీ దేశ దుస్తులు ధరించెను. అతని ముఖము ప్రకాశించుచుండెను. అకస్మాత్తుగా అతడు మైదానములో మధ్యలో వచ్చి నిలబడెను. సోదరి మీరిక్కడ ఏమి చేయుచున్నారని అతడనెను. నేను సమాధానమిచ్చే బదులు మీరిక్కడ ఏమి చేయుచున్నారని నేను ప్రశ్నించితిని. మేమొక క్రొత్త చానల్ ప్రారంభించుచున్నాము. మీరు చూస్తారా? నేను తప్పక చూస్తానని అన్నాను. ఈ సంభాషణ తరువాత నేను నిద్రలేచితిని. మరుసటి రోజు నేను టి.వి. తెచ్చినాను. కొద్ది సమయములోనే అంతా సెట్ చేసుకున్నాను. అన్ని చానళ్ళను ఒక్కొక్కటిగా చూచుచుండగా ఒక చానల్ అన్నిటి కంటే భిన్నముగా యున్నట్లు నేను గమనించితిని. అందుకే మిగతా చానళ్లను విడిచి చాలా సమయము వరకు దానిని చూచితిని. ఇది ఎమ్.టి.ఏ. అప్పుడు అల్‌హివారుల్ ముబాషిర్ కార్యక్రమము నడుచుచుండెను. ఈ కార్యక్రమము నడుచుచుండగా నేను పదే పదే అథితిని చూచుచుంటిని. ఇతన్ని నేనెక్కడో చూచినానని నాకు ఆలోచన కలుగుచుండెను. విశాల మైదానములో సెటిలైట్ చానల్ తెరుచుచుండగా నేను వ్యక్తి ఇతననేని నాకు గుర్తుకు వచ్చెను. రోజువారి అలవాటు ప్రకారము నేను కార్యక్రమము చూచుచుంటిని. అందులో ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్ పదములను విని వెంటనే దృష్టి సారించితిని. ఇంతలోనే ఒక చిత్రము టి.వి.పైన వచ్చెను. దాని క్రింద ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్ అనే పదములు వ్రాసి యుండెను. నా అన్వేషణ మరింత పెరిగెను. ఇతంలోనే ఇమామ్ మహ్దీ రచనలోని కొన్ని పంక్తులు వినిపించబడెను. మొదటి పంక్తిలోని మొదటి వాక్యమే నా అదృష్టాన్ని మార్చి వేసెను. అనంతరం బైఅత్ చేసితిని.

హుజూర్ ఇంకొందరి సత్య స్వప్నములు, అహ్మదియ్యత్‌లో ప్రవేశించు విశ్వాసభరిత సంఘటనలను వినిపించిరి. ఈ కొన్ని సంఘటనలను నేను తెలిపితిని. ఇటువంటి అనేక సంఘటనలు గలవు. క్రొత్తగా వచ్చిన వీరి విశ్వాసమును పెంచుగాక! పాట అహ్మదీయులు కూడ విధేయతలో పెరిగేటట్లు చేయుగాక! (ఆమీన్ )

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................